క్లుప్తంగా

మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



సత్తెనపల్లి: రోటరీ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి, గీతా మల్టీ హాస్పిటల్ సత్తెనపల్లి వారి సంయుక్త ఆధ్వర్యంలో సత్తెనపల్లి మండలం ధూళ్ళిపాళ్ళ రాయని స్పిన్నింగ్ మిల్లు ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ముఖ్య అతిథిగా హాజరైన గీతా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గీతా హాసంతి మాట్లాడుతూ రోటరీ క్లబ్ సామాజికంగా చేస్తున్న సేవ ఆదర్శనీయమన్నారు. విష జ్వరాలు బాగా విజృంభిస్తున్న ప్రస్తుత తరుణంలో ఇలాంటి వైద్య శిబిరం ప్రజలకు ఎంతో ఉపయోగదాయకమన్నారు. రాయని స్పిన్నింగ్ మిల్లు పీవో గోరంట్ల రాజు మాట్లాడుతూ రోటరీ క్లబ్ తమ మిల్లులో పనిచేస్తున్న కార్మికులకు అందించిన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్పిన్నింగ్ మిల్లు ఎండీ అరవింద్, జనరల్ మేనేజర్ ఆనంద్ కుమార్, రోటరీ జిల్లా సమన్వయకర్త బెల్లంకొండ నాగసాయి ప్రసాద్, అధ్యక్షుడు పాయసం మహేష్ బాబు, ట్రెజరర్ స్వామినాథన్ బాలసుబ్రమణ్యం, డైరెక్టర్ మాతంగి సాంబశివరావు, తుమ్మల వెంకటేష్, హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అనీలా రెడ్డి, పారా మెడికల్ సిబ్బంది గోవర్ధన్, దినేష్, శైలజ, మధులత, స్వాతి, స్పిన్నింగ్ మిల్లు సిబ్బంది ఏకె దాస్, యం. పవన్ కుమార్, మిట్టు దొర, హరి ప్రసాద్ పాల్గొన్నారు.

13 నుంచి వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాలు



శావల్యాపురం: మతుకుమల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 13 నుంచి 15వ తేదీ ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త, చైర్మన్ మక్కెన రామకృష్ణ, సుబ్బాయమ్మ దంపతులు ఆదివారం తెలిపారు. ఆలయ పూజారి కొడవటికంటి మోహనరంగాచార్యులు, వేద పండితుడు దిట్టకవి గోపాలచార్యులు సారథ్యంలో బ్రహ్మోత్సవాలు తొలిరోజు స్వామికి వివిధ పూజా కార్యక్రమాలు, 14న శాంతి కల్యాణం మహోత్సవం, 15న పూర్ణాహుతి నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అన్నసంతర్పణ, గ్రామోత్సవంతో వార్షికోత్సవాలు ముగుస్తాయని తెలిపారు. ఆలయ అధ్యక్షులు బొల్లా శ్రీనివాసరావు, స్వరూపరాణి, ఉత్సవ నిర్వహణ, ఆలయ అభివృద్ధి భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

ముస్లిం మహిళలకు చేయూత



చిలకలూరిపేట: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని లక్కీ రోడ్‌లైన్స్ అధినేత మొహమ్మద్ యూసుఫ్ ఆలీ తన నివాసంలో 500 మంది నిరుపేద ముస్లిం మహిళలకు ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ పాల్గొన్నారు. సుమారు రూ. 5లక్షలతో జకాత్ కార్యక్రమం నిర్వహించటం ఆదర్శనీయమని కొనియాడారు. యూసుఫ్ ఆలీ సతీమణి కరిమా, కుమారుడు డాక్టర్ మొహమ్మద్ బాసిత్, షేక్ నజీర్ అహమ్మద్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యపరీక్షలు

నాదెండ్ల: గణపవరం తులసీవనం వృద్ధాశ్రమంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గుంటూరు యశస్వి హాస్పిటల్స్, నేతాజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంప్‌లో వంద మందికి పైగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. డాక్టర్ యశస్వి రమణ, నేతాజీ వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి పెంట్యాల హనుమంతరావు, ఉపాధ్యక్షుడు బాచిన వేణు, కోశాధికారి పెదవల్లి వెంకటేశ్వర్లు, సభ్యులు కాట్రు ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

భర్త కర్కశం..

ఈపూరు: కుటుంబ కలహాల కారణంగా భార్యపై భర్త మరుగుతున్న నూనె పోసిన ఘటన కూచినపల్లి గ్రామంలో ఆదివారం జరిగింది. ఎస్ఐ వెంకట్రావు వివరాల మేరకు.. తిరునాళ్ల నిమిత్తం తమ బంధువుల ఇంటికి వచ్చిన భోగవరపు నాగరాజు.. ఇంట్లో పిండి వంటలు చేస్తున్న తన భార్య కోటేశ్వరమ్మతో వాగ్వాదానికి దిగాడు. ఈ క్రమంలో కాగుతున్న నూనె తీసి కోటేశ్వరమ్మపై పోశాడు. ఆమె తీవ్రంగా గాయపడడంతో.. ఈపూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితురాలి బంధువుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ వెంకట్రావు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

మళ్లీ నువ్వే రావాలి !

- ఇంటింటికి ప్రజాప్రతినిధులు, గృహసారథులు, కన్వీనర్లు
- స్టిక్కర్లు అంటిస్తూ సమస్యలు తెలుసుకుంటూ ముందుకు

సత్తెనపల్లి: 'జగనన్నే మా భవిష్యత్ .. మా నమ్మకం నువ్వే జగన్' నినాదం వాడవాడలా మారు మోగింది. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో హోరెత్తింది. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు వివరించడం, సమస్యలు తెలుసుకోవడంతో పాటు సాధ్యమైన వాటిని అక్కడకు అక్కడే పరిష్కరించడం ప్రజల్లో సంతోషాన్ని నింపింది. ప్రజా ప్రతినిధులు సైతం హోదాలు పక్కన పెట్టి పార్టీ సంచులు భుజాలకు తగిలించుకొని కలియ తిరుగుతూ ఇంటింటికీ వెళ్లి వారి ఇష్టం మేరకు ఇంటి తలుపులకు, గోడలకు 'మా నమ్మకం నువ్వే జగన్' స్టిక్కర్లు అంటించడం అక్క చెల్లెమ్మల మోములో సంతోషం నింపింది.

సత్తెనపల్లి పట్టణంలో...

'జగనన్నే మా భవిష్యత్ .. మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమానికి పట్టణంలో విశేష స్పందన లభించింది. వైఎస్ఆర్ సీపీ పిలుపు మేరకు ఆదివారం పట్టణంలోని 2, 3, 6, 9, 10, 11, 12, 14, 15,17,18,19,24,27వార్డుల్లో ఆయా వార్డుల కౌన్సిలర్లు మాదికొండ చంటీశ్వరి, రమావత్ కోటేశ్వరరావు నాయక్, సదనం సత్యవాణి, చుక్కా శాంతి శ్రీ సాగరిక, పెద్దింటి గోవిందమ్మ, గుజ్జర్లపూడి సతీష్ కుమార్, లోక కళ్యాణి, గడ్డం శ్రీలత, గంటా రమణమ్మ, సెగ్గెం పద్మావతి, తోట వెంకట సుధారాణి, అవ్వారు శ్రీనివాసరావు, అచ్యుత శివప్రసాద్, షేక్ నాగూర్ మీరాన్‌ల ఆధ్వర్యంలో, 4,7,8,16,28,29,30,31 వార్డుల్లో ఆయా వార్డుల పార్టీ ఇన్‌చార్జ్‌లు బచ్చు మనోహర్, దేవరశెట్టి రవికుమార్, రేపూడి రవితేజ, షేక్ తాహెరున్నీసా, షేక్ మౌలాలి, ఉల్లంఘుల జయలక్ష్మి, ఆకుల హనుమంతరావు నేతృత్వంలో నిర్వహించారు. ప్రజా మద్దతు పుస్తకం లోని ఐదు ప్రశ్నలను లబ్ధిదారులకు చదివి వినిపించారు. వారి అభిప్రాయాలను నమోదు చేశారు. గత టీడీపీ ప్రభుత్వానికి, ప్రస్తుత వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని వివరించారు. గత పాలనలో చంద్రబాబు ఇచ్చిన 600 హామీలల్లో ఒక్కటంటే ఒక్కటి సంపూర్ణంగా అమలు చేయకపోగా మేనిఫెస్టోను సైతం కనపడకుండా చేశారని, ప్రస్తుత జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఎన్నికల వాగ్దానాలను 96 అమలు చేయడమే కాక మేనిఫెస్టోను ఒక భగవద్గీతగ, ఒక ఖురాన్‌గ, ఒక బైబిల్‌గ భావించి అమలు చేస్తున్నారన్నారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్ఆర్ సీపీ పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గీతా హాసంతి, మున్సిపల్ వైజ్ చైర్మన్‌లు షేక్ నాగుర్‌మీరాన్, రమావత్ కోటేశ్వరరావు నాయక్, జేసీఎస్ ఇన్‌చార్జ్ కొణతం స్వాతి, షేక్ మౌలాలి, ప్రజాప్రతినిధులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

సత్తెనపల్లి మండలంలో...

'జగనన్నే మా భవిష్యత్తు ..మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం సత్తెనపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం జరిగింది. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా ప్రజా మద్దతు పుస్తకంలోని ప్రశ్నలను లబ్ధి దారులను అడిగి వారి అభిప్రాయాలు నమోదు చేసుకున్నారు. వారి ఇష్టం మేరకు ఇంటి ముంగిట 'మా నమ్మకం నువ్వే జగన్' పోస్టర్లను అంటించడం కాక పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమ రావు, వ్యవసాయ సలహా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, జెజీఎస్ ఇన్‌చార్జ్ చిలుక జయపాల్, ప్రజా ప్రతినిధులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, తదితరులు ఉన్నారు.

గ్రామగ్రామాన జగనన్నే మా భవిష్యత్తు

నకరికల్లు: గ్రామగ్రామాన జగనన్నే మా భవిష్యత్తు నినాదం మార్మోగుతుందని మండల జేసీఎస్ ఇన్‌చార్జి మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుండ్లపల్లి, చీమలమర్రి, కండ్లకుంట గ్రామాలతో పాటు పలుగ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు, జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. సచివాలయం కన్వీనర్‌లు, వలంటీర్లు, గృహసారథులు ఇంటింటికి వెళ్లి ప్రత్యేకంగా రూపొందించిన కిట్‌లోని ప్రశ్నలను ప్రజలను అడిగి వారి అభిప్రాయాలను నమోదు చేశారు. గృహస్తుల అనుమతితో జగనన్న నువ్వే మా నమ్మకం స్టిక్కర్‌లను గోడలకు, సెల్‌ఫోన్‌లకు అంటించారు. : 8296082960 నంబర్‌కు మిస్‌డ్ కాల్ ఇప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో వైఎస్సార్ సీపీ పాలనతోనే రాష్ట్ర సుభిక్షంగా అభివృద్ధి, సంక్షేమపథంలో నడుస్తుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్‌లు, వలంటీర్లు, గృహసారథులు, పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముప్పాళ్ళలో జగనన్నే మా భవిష్యత్తు

ముప్పాళ్ళ: మండలంలోని అన్ని గ్రామాల్లోను జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ఆదివారం జరిగింది. ఆయా గ్రామాల్లోని సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, గృహసారథులు, వలంటీర్లు కలిసి ఇళ్ళను సందర్శించి వారికి నాలుగేళ్ళ కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ వారి అభిప్రాయాలను నమోదు చేసుకున్నారు. ముప్పాళ్ళలో జరిగిన కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ రెండెద్దులవెంకటేశ్వర్‌రెడ్డి, ఎమ్‌జెఎమ్‌రామలింగారెడ్డి, శిరిగిరిగోపాలరావు, వైస్ ఎంపీపీ రాయన్న, కోఆప్షన్‌సభ్యుడు అజ్గర్‌ఆలీ, సర్పంచ్ మెడబలిమి సతీష్ లు పాల్గొని అభిప్రాయాలు సేకరించి, వారి ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్ ను అతికించారు. మరలా జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండాలని కోరారు.

క్రోసూరులో

క్రోసూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో జగనన్నే మాభవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడుతున్నారు. ఆదివారం క్రోసూరు ఎస్సీకాలనీలో ఇంటికీ వెళ్లి అక్కడి వారి కుటుంబ సభ్యులతో సీఎం జగన్ అందచేసిన సంక్షేమ ఫలాలు వివరించారు. ప్రతి గృహానికి ప్రభుత్వం నుంచి నేరుగా వారివారి ఖాతాల్లో జమ అయిన వివిధ పథకాల నగదు గురించి తెలియపరిచడం జరిగింది. సీఎం జగన్ : 8296082960 ద్వారా సందేశం వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ దుగ్గిఏడుకొండలు, వలంటీర్ పందిటి పవన్‌కుమార్,చిరంజీవి, ఏఎంసీ వైస్ చైర్మన్ గార్లపాటిదాసు,ఏఎంసీ మాజీ చైర్మన్ డాక్టర్ షరీఫ్, గృహసారథులు దుద్దుల అచ్చయ్య, జి.సర్వానందం, చిల్కా రవికుమార్, చిల్కా విజయ్‌రాజు, వైఎస్సార్ సీపీ నాయకులు రోశయ్య, దాసయ్య, చిల్కారవి, చిల్కారాజు, పార్టీనాయకులు పాల్గొన్నారు.



పట్టణంలోని 27వ వార్డులో మా నమ్మకం నువ్వే జగన్ పోస్టర్లు అందిస్తున్న డాక్టర్ గీతాహసంతి, వైస్ చైర్మన్ షేక్ నాగుర్‌మీరాన్, స్వాతి



జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు



తాళ్లచెరువులో ఇంటింటికి తిరిగి జగనన్నే మా భవిష్యత్‌పై వివరిస్తున్న జెడ్పీటీసీ ప్రతాప్‌రెడ్డి



జగనన్నే మా భవిషత్తు కార్యక్రమంలో పాల్గొన్న సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు

సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకుందాం

అచ్చంపేట: అన్ని వర్గాలకు మేలుచేసే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకుందామని జెడ్పీటీసీ తుమ్మా విజయ ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తాళ్లచెరువులో ఆదివారం ఆయన ఇంటింటికి తిరిగి అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఇంటి యజమాని అనుమతితో స్టిక్కర్ అంటించారు. కరపత్రాలను అందజేశారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగారు. అర్హత ఉండి ఎవరికా పథకాలు అందడంలేదా అని అడిగారు. కారణాలను వలంటీర్లను అడిగి తెలుసుకున్నారు. సచివాలయ కన్వీనర్లు వారికి పథకాలు అందేలా చూడాలని సూచించారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ కిక్కురు అన్నమ్మ, వారి కుమారుడు అర్లారెడ్డి, ఎంపీటీసీ గోపు అంతోని రెడ్డి, తుమ్మా ప్రతాప్‌రెడ్డి, గ్రామపార్టీ కన్వీనర్ బాలశౌరెడ్డి, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

పెదపాలెం పునరావాస కేంద్రంలో....

పెదపాలెంలోని పులిచింతల ప్రాజెక్టు పునరావాస కేంద్రంలో సచివాలయ కన్వీనర్ బీకూనాయక్ ఆదివారం ఇంటింటికి తిరిగి అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. పార్టీ కరపత్రాలను పంపిణీ చేశారు. జగన్‌మోహనరెడ్డిని మళ్లీ ఆశీర్వదించారలని కోరారు. ఆయన వెంట గృహసారథులు, వలంటీర్లు ఉన్నారు.

పేదల సంక్షేమమే వైఎస్సార్ సీపీ లక్ష్యం

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే శంకరరావు

పెదకూరపాడు: రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. మండలంలోని జలాల్‌పురం ,అబ్బరాజుపాలెం గ్రామంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం రాత్రి నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గృహ సారథులు , సచివాలయ వలంటీర్లుతో కలిసి ఇంటికి వెళ్లి ప్రచారం చేశారు. అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి నాలుగేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ లబ్ధిని వివరించి కరపత్రాలను అందజేశారు. సంక్షేమ పథకాల అమలులో ఏవైనా ఇబ్బందులున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, ఇలా అన్ని వర్గాల ఆర్థిక ప్రయోజనాలు కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలు ప్రకటించారన్నారు. సంక్షేమ పథకాలతో ఎంతో మంది పేదలు సంతోషంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వం హయంలో ఏదైనా పథకం అందాలన్నా పని జరగాలన్నా జన్మభూమి కమిటీలకు ముడుపులు ఇవ్వాలిన దుస్థితి ఉండేదన్నారు. తమ పాలనలో అవినీతి లేకుండా నేరుగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కి ప్రజలు అండగా నిలిచి ఆశీర్వదించాలన్ని కోరారు. కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, మండల పార్టీ కన్వీనర్ మస్తాన్‌షరీఫ్ వైఎస్ ఎంపీపీ చాంద్ భాష, గ్రామ సర్పంచులు మాదిరెడ్డి సుజాత పరి పూర్ణరెడ్డి, జోన్నవరపు సీతారెడ్డి,సచివాలయం కన్వీనర్లు పాటిబండ్ల నాగరాజు, రుద్రవరపు నరసింహారావులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చే ఓటు అడుగుతా

అమరావతి: పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలకు 2019 ఎన్నికల్లో అమరావతి నుంచి బెల్లంకొండ డబుల్ రోడ్డు నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చానని హామీ నెరవేర్చిన తర్వాతే 2024లో ఓటు అడుగుతానని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. ఆదివారం అమరావతి అమరేశ్వస్వామి దేవస్థానం వద్ద ఆయన మాట్లాడుతూ ఇప్పటికే డబుల్ రోడ్డు నిర్మాణానికి టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందని మరికొన్ని రోజుల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందన్నారు. క్రోసూరు లో పాలిటెక్నిక్ కాలేజీని పదిసంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న నీకు కట్టటం చేత కాకపోతే సంవత్సరంలో పూర్తిచేసి ప్రారంభిస్తున్నామన్నారు. కొమ్మాలపాటి హయాంలో ఇసుక కోసం తీసిన గుంతల్లో పడి 23 మంది చనిపోయిన పట్టించుకోలేదన్నారు. ఈపెదకూరపాడు నియోజవర్గంలో 1175 కోట్లరూపాయలతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందన్నారు. అలాగే 685 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేసినా టీడీపీ వాళ్ళకి కనబడడం లేదన్నారు. కొమ్మాలపాటి హయాంలో 307 కేసులు, అలాగే 31మర్డర్ కేసులు నమోదు అయ్యాయని రౌడీషీట్‌లు 75 మందిపై పెట్టారన్నారు. నీరు -మట్టి కార్యక్రమం ద్వారా కోట్లు దోచుకుంది ఎవరని గడిందేవరు, లేమల్లెలో ఎసైన్డ్ భూములు ఆక్రమించుకుని 30 నుంచి 40 అడుగులు గుంటలు తీసి గ్రావెల్ దోచుకున్నదేవరు, సదావర్తిభూముల్లో అమ్మకాల్లో భాగస్తులెవరు వీటన్నిటికి సమాధానం చేప్పాల్సిన కొమ్మాలపాటి నేడు ఏమి జరుగకపోయిన అవినీతి అని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికైన ప్రశాంతమైన పెదకూరపాడు నియోజకవర్గంలో గొడవలు సృష్టించకుండా నిర్మాణత్మకమైన ప్రతిపక్షంగా వ్యవహరనించాలని హితవు పలికారు. కార్యక్రమంలో నియోజవర్గంలోని అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

అలజడి సృష్టించేందుకే కొమ్మాలపాటి వచ్చాడు

ఏఎంసీ వైస్ చైర్మన్ గార్లపాటిదాసు

క్రోసూరు: టీడీపీ మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ చేసిన అవినీతి చిట్టా విప్పుతానన్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సవాల్‌ను స్వీకరించానంటూ వచ్చి పోలీసులను రెచ్చగొట్టి , ప్రజల్లో అలజడి సృష్టించి అరెస్టు చేస్తారని తెలిసే దొంగే దొంగ అని అరుస్తున్నాడని ఏఎంసీ వైస్ చైర్మన్ గార్లపాటిదాసు అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో దాసు మాట్లాడుతూ ఇసుక అక్రమాలపై అవినీతిపై సవాలు విసిరిన కొమ్మాలపాటి శ్రీధర్ సవాల్ ను స్వీకరించి అనుకున్న సమయానికే అమరావతి మల్లేశ్వరసామి గుడి వద్దకు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు రావడం జరిగింది. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వచ్చిన అర్థగంట తరువాత వచ్చిన మాజీ టీడీపీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ తన కార్యకర్తలతో రాగా 2014 నుంచి 2019 వరకు నువ్వు చేసిన అవినీతిని, అక్రమాలను, ఇసుకదొపిడీ, మట్టి మైనింగ్, రోడ్ల ధ్వంసం ,రోడ్డుకు ఇరువైపులా వేసిన పంట పొలాలపై నువ్వు అవినీతితో తిప్పిన ఇసుక లారీలు వెళ్లేతప్పుడు దుమ్మురేగి పంట పొలాలపై పడడంతో నష్టపోయిన రైతులు, వీటన్నిటిపై సాక్ష్యాలతో నేను వచ్చాను అని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సవాల్ విసరడం జరిగింది. దీనిపై అర్థ గంట తరువాత వచ్చిన కొమ్మాలపాటి శ్రీధర్ కార్యకర్తలను రెచ్చగొట్టి మీసం మెలేయగా ఆయన అనుచరగణం రెచ్చిపోయి పోలీసుల వాహనాల అద్దాలు ధ్వంసం చేయడం జరిగింది. దీంతో పోలీసులు కొమ్మాలపాటిని అరెస్టు చేయడం జరిగింది. కొమ్మాలపాటి శ్రీధర్ నిజంగా చర్చకు రాలేదని, తన కార్యకర్తలతో అలజడి సృష్టించి గోల చేస్తే అరెస్టు చేస్తారని తెలిసే అరెస్ట్ అయ్యాడన్నారు. ఇందంతా చంద్రబాబు డైరెక్షన్ తోనే జరిగిందన్నారు. దీనిపై కొంత మంది క్రోసూరు టీడీపీ దొంగలు అన్యాయం ,అక్రమమం అనడం దొంగేదొంగ అన్నట్లు ఉందని అన్నారు. నాలుగు సంవత్సరాల నంబూరు శంకరరావు పాలనలో నయాపైసా అవినీతి జరగలేదని ప్రజలందరికీ తెలుసునని అన్నారు. కాబట్టి టీడీపీ రెచ్చగొట్టి , అలజడులు సృష్టించి గోల చేసినంత మాత్రనా నిజాలు అబద్ధాలు కావాలని, ప్రజలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ,ఎమ్మెల్యే నంబూరుశంకరరావు వెంటేఉన్నారని అన్నారు.

త్రిపురాపురంలో పల్లెనిద్ర



పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా ప్రజలకు సూచనలిస్తున్న సీఐ ఉమేష్, ఎస్ఐ సురేష్

నకరికల్లు: పల్లెనిద్ర కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఆత్మస్థైర్యాన్ని నింపడంతో పాటు ప్రజలకు పోలీసులు మరింత చేరువగా ఉంటామని సత్తెనపల్లి రూరల్ సీఐ ఆర్.ఉమేష్ తెలిపారు. మండలంలోని త్రిపురాపురం గ్రామంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శనివారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఐ పి.సురేష్ సచివాలయంలో నిద్రించారు. ముందుగా ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా సత్తెనపల్లి రూరల్ సీఐ ఆర్.ఉమేష్ మాట్లాడుతూ సంఘ వ్యతిరేక కార్యకలాపాలు ఎవరి దృష్టికి వచ్చినా వెంటనే తమకు తెలియజేయడం ద్వారా రక్షణ కల్పిస్తామన్నారు. పిల్లలకు గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ గురించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయినిలు విధిగా అవగాహన కల్పించాలన్నారు. రోడ్డుప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని నిబంధనలతో కూడిన డ్రైవింగ్ చేయాలని, డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. రాబోవు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టచర్యలు తీసుకుంటున్నామని గంజాయి, బెల్టుషాపుల ద్వారా మద్యం అమ్మకాలు ఉంటే సమాచారమిచ్చి సహకరించాలని కోరారు. ఆన్‌లైన్ మోసాలకు, మద్యం, గంజాయి, ధూమపానం తదితర దురలవాట్లకు దూరంగా ఉండి ప్రశాంతమైన, ఆరోగ్యకరమైన జీవితం గడపాలని సూచించారు. కార్యక్రమంలో మద్దం సురేష్, గ్రామపెద్దలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల్లో సన్ రైజ్ జట్టు జయకేతనం



విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న సుధాకర్‌రావు

సత్తెనపల్లి: ఈస్టర్ పర్వదినం సందర్భంగా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళలో మూడ్రోజులుగా జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ముగిశాయి. ఆదివారం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మొత్తం పది జట్లు పాల్గొనగా మొదటి బహుమతి సన్ రైజ్ జట్టు (రెంటపాళ్ల) కైవసం చేసుకుంది. ద్వితీయ బహుమతి శ్రీఆంజనేయ (రెంటపాళ్ల), తృతీయ బహుమతి లెవన్ చేంజర్స్ (రెంటపాళ్ల) గెలుచుకుంది. ఈ సందర్భంగా మొదటి బహుమతి గెలుచుకున్న సన్ రైస్ కెప్టెన్ మెంతుల మణికంఠ కు జై భీమ్ భారత్ పార్టీ తరుపున మండల అధ్యక్షుడు మాతంగి సుధాకర్ రావు రూ. 1,500 నగదు, షీల్డ్ అందజేసి జట్టును అభినందించారు. కార్యక్రమంలో నాయకులు మాలపాటి దేవరాజ్, జడ కమల్ కుమార్, కొడిరెక్క ఆంజనేయులు, కొప్పుల దినేష్, ఆర్ వెంకట్ పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు



పలుదేవర్లపాడు లూథరన్ చర్చిలో క్రీస్తు సందేశాన్ని అందిస్తున్న పాస్టర్



క్రోసూరు ఏఈఎల్ చర్చినందు ఈస్టర్ పండుగ ప్రత్యేక ప్రార్థనలు



తెలుగు బాప్టిస్ట్ చర్చిలో పాటలు పాడుతున్న స్త్రీల సమాజం

ముప్పాళ్ళ: మండలంలోని అన్ని గ్రామాల్లోను క్రైస్తవ సోదరులు ఈస్టర్ పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. యేసుక్రీస్తు పునరుతానం రోజున ఈస్టర్ పండుగ నిర్వహిస్తుంటారు. అందులో భాగంగా చనిపోయిన పెద్దలు సమాధులను సందర్శించి శుభ్రం చేసి రంగులు వేసి పూలతో అలంకరిస్తారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ఆయా చర్చిల సంఘ కాపరులు సామూహిక ప్రార్థనల్లో పాల్గొని క్రీస్తు సందేశాన్ని అందించారు.

క్రోసూరులో

క్రోసూరు: మండలంలోని అన్ని గ్రామాల్లోని చర్చిల్లో ఈస్టర్ పండుగ వేడుకలు ఆదివారం క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. క్రోసూరులోని ఏఈఎల్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్ రెవ.డాక్టర్ ఎం.సుందరరావు ప్రసంగించారు. ఏసుక్రీస్తు శిలువమీద తన ప్రాణమును అర్పించిన అనంతరం సమాధి చేయడం జరిగిందన్నారు. తిరిగి మూడవ దినమున ఏసుక్రీస్తు మరణాన్ని జయించి మృత్యుంజయుడిగా లేవటాన్ని ఈస్టర్ పండుగగా జరుపుకుంటారని చెప్పారు.

ఘనంగా ఈస్టర్ పర్వదిన వేడుకలు

సత్తెనపల్లి: ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణం, మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సండేస్కూల్, యువజనులు, స్త్రీల సమాజం ప్రత్యేక పాటలు పాడారు. పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదరులు హాజరయ్యారు.

రాజుపాలెంలో..

రాజుపాలెం: మండలంలోని అన్ని గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించారు. రాజుపాలెంలో గల పరిశుద్ధ మత్తయ లూథరన్ దేవాలయంలో ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరు క్రీస్తు బోధనలను అనుసరించాలని రెవ ఏ.మత్తయ్య తెలిపారు. క్రీస్తు పునఃజన్మ దైవసందేశాన్ని రెవ వివరించారు.

వెంకటేశ్వరుని కల్యాణం



నరసరావుపేట రూరల్: ములకలూరు శ్రీ విజయలక్ష్మి టౌన్‌షిప్స్ మెగా వెంచర్‌లో ఆదివారం వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. 200మంది దంపతులు సామూహిక కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సినీ నటుడు రఘుబాబు కల్యాణోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అన్ని వసతులతో శ్రీ విజయలక్ష్మి టౌన్‌షిప్స్ వెంచర్ రూపుదిద్దుకోవడం అభినందనీయమన్నారు. సంస్థ నిర్వాహకులు గుండా సాంబశివరావు, పొలడుగు పుల్లారావు, కందిమళ్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలో ఉచిత సీట్లు దరఖాస్తుకు నేడు ఆఖరు

సత్తెనపల్లి: విద్యాహక్కు చట్టం -2009 ప్రకారం ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్లు పేద విద్యార్థులు పొందేందుకు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 10 ఆఖరని మండల విద్యాశాఖ అధికారి ఏ.శ్రీనివాసరావు ఆదివారం తెలిపారు, ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఆర్టీఈ చట్టం ప్రకారం ఒకటో తరగతి లో ప్రవేశానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వచ్చే ఏడాది అమలుకు ఇప్పటి నుంచే ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశం పేద విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరమని, పేద విద్యార్థులకు సీట్లు కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి సత్తెనపల్లిలోని స్ఫూర్తి ప్రైమరీ స్కూల్, ఫణిదంలోని కాకతీయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల గుర్తింపు పునరుద్ధరణ కాలేదన్నారు. అలాగే సత్తెనపల్లిలోని శ్రీహర్ష ప్రైమరీ స్కూల్ మూసివేయడం జరిగిందన్నారు. ఈ మూడు పాఠశాలలు మినహా మిగిలిన వాటిల్లో ఈ నెల 10 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకో వాలని కోరారు.